# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 143 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 1 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


పట్టాలకెక్కిన మరో మూడు

## కొత్త వందే భారత్ రైళ్లు



వర్చువల్‌గా పచ్చ జెండా ఊపిన ప్రధాని మోడీ

సామాన్యులకు రైల్వేలను చేరువ చేస్తున్నామని వెల్లడి

2లో..

# తెలంగాణకు రెడ్ అలర్ట్

## అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక



హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది.ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోద్కెంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీవిరీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## అప్రమత్తంగా ఉండండి

### తక్షణ సహాయ చర్యలు చేపట్టండి

### సీఎస్, డీజీపీలను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ..మిగతా 2లో



రామగుండంలో 800 మెగావాట్ల

## విద్యుత్ పవర్ ప్లాంట్

### జెన్‌కో, సింగరేణిల భాగస్వామ్యంలో ఏర్పాటు

### పవర్ ప్లాంట్‌కు సీఎం రేవంత్ కూడా సుముఖం

### రామగుండంలో బి పవర్‌హౌస్‌ను సందర్శించిన భట్టి, మంత్రులు

పెద్దపల్లి, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలన్న నిర్ణయానికి వచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డితో సైతం చర్చించామన్నారు. రామగుండంలో బి పవర్‌హౌస్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే పవర్ ప్రాజెక్టుపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. సింగరేణి - జెన్‌కో జాయింట్‌గా పవర్ ప్రాజెక్టును ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. అందరి కోరిక మేరకు బి పవర్ హౌస్ పవర్ ప్రాజెక్టును ముందుకుతీసుకెళ్తామని తెలిపారు. 'అతి త్వరలోనే పవర్ ప్రాజెక్టు టెండర్లు పిలుస్తాం. భూ సేకరణపై ప్రతిపాదన త్వరగా పంపించాలని అధికారులను కోరామని వివరించారు. . 50 సంవత్సరాలుగా ఈ ప్రాంతం వెలుగునిచ్చింది. సాగునీటిని కూడా తీసుకువచ్చింది. ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు పవర్ ప్రాజెక్ట్‌ను విస్తరించాలని నా దృష్టికి తీసుకువచ్చారు. రామగుండం సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తున్నారు. ఇక్కడ నెలకొల్పిన జెన్‌కో విద్యుత్ కర్మాగారం జీవితకాలం పూర్తయింది. జెన్‌కో ప్లాంట్‌తో ఇక్కడి ప్రజలకు విడదీయలేని బంధం ఉంది. సింగరేణి కార్మికులకు రూ.కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ కేటాయించాం. ఎల్లంపల్లి భూనిర్వాసితుల పెండిరగ్ సమస్యలు పరిష్కరిస్తాం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రామగుండం థర్మల్?బీ పవర్ ప్లాంట్‌ను మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, విజయ రమణా రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వినోద్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం పరిశీలించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం ..మిగతా 2లో

# టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

### హుస్సేన్ సాగర్, నాగార్జున సాగర్‌లపై ఫోకస్

### సాగర్ వరకు ఫోర్‌లేన్ల రహదారి నిర్మాణం

### సాగర్‌లో బిద్దిజమ్ థీమ్ పార్క్ అభివృద్ధి

హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): టూరిజం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. హైదరాబాద్ సహా నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ - నాగార్జునసాగర్ ..మిగతా 2లో





## హైడ్రా కమిషనర్ చెరువుల ఆకస్మిక తనిఖీ

### పటాన్‌చెరు, అమీన్‌ఫూర్, ఈదులకుంట

### కబ్జాకోరులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు

హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి వాటి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో అనధికారికంగా నిర్మాణాలు చేపట్టిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోన్న హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ పలు చెరువులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన శనివారం ఉ దయం పటాన్‌చెరు, అమీనాపూర్, మాదాపూర్ ఈదులకుంట లోని చెరువులను పరిశీలించారు. పటాన్‌చెరు లోని సాకి చెరువును రంగనాథ్ పరిశీలించారు. అధికారులతో కలిసి చెరువు ఆక్రమణలను పరిశీలించారు. సాకి చెరువులో ఇప్పటికే 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు ఆయన గుర్తించారు. చెరువును కబ్జా చేయడం, తూములను బంద్ చేసి ఇన్‌కోర్ సంస్థ అపార్టుమెంట్లు నిర్మించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదులు అందాయి. అక్రమ కట్టడాలపై ..మిగతా 2లో

మహిళలపై నేరాల్లో

# సత్వర న్యాయం జరగాలి

### అదే వారి భద్రతకు భరోసా ఇస్తుంది.. న్యాయ సదస్సులో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తు న్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ ..మిగతా 2లో



# పేదలకు విద్యను దూరం చేస్తున్నారు



### 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర

### కెటిఆర్, కొప్పుల విమర్శలు

హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని బీఆర్‌ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక విద్యార్థులు లేరంటూ 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర జరుగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ..మిగతా 2లో




హర్యానా ఎన్నికల

## తేదీల్లో మార్పు

### అక్టోబర్ 1నుంచి 5కి మార్చిన ఇసి

### కౌంటింగ్ 4కు బదులు 8న

న్యూఢిల్లీ, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని భారత ఎన్నికల కమిషన్ శనివారంనాడు సవరించింది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన పోలింగ్ తేదీని అక్టోబర్ 5వ తేదీకి మార్చింది. దీనితో పాటు జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లెక్కించే తేదీని కూడా అక్టోబర్ 4 నుంచి అక్టోబర్ 8వ తేదీకి మార్చింది. బిష్ణోయ్ కమ్యూనిటీ ఓటింగ్ హక్కులను, శతాబ్దాలుగా వారు అనుసరిస్తున్న అసోజ్ అమావాస్య ఫెస్టివల్ సెలబ్రేషన్లను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల తేదీని సవరించినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. అక్టోబర్ 1వ తేదీ పోలింగ్‌ను రీషెడ్యూల్ చేయాల్సిందిగా ఆల్ ఇండియా బిష్ణోయ్ మహాసభ, బికనీర్ (రాజస్థాన్) జాతీయ అధ్యక్షుడు తమకు లేఖ రాసినట్టు తెలిపింది. ఈ ఏడాది బిష్ణోయ్ కమ్యూనిటీ ఫెస్టివల్ అక్టోబర్ 2న జరగనుందని, ఇందుకోసం సిర్సా, ..మిగతా 2లో

## రామగుండంలో 800 మెగావాట్ల
# విద్యుత్ పవర్ ప్లాంట్

**మొదటి పేజీ తరువాయి...**

భట్టి విక్రమార్క మాట్లాడుతూ నేను ఇక్కడ పాదయాత్ర చేసినప్పుడు ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరిస్తామని హావిరీ ఇచ్చాను. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రామగుండంలో విద్యుత్ కార్మాగారం నెలకొల్పుతామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పవర్ ప్లాంట్ పునర్నిర్మాణం కోసం పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. అప్పటి సీఎల్పీ నాయకుడిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాదయాత్ర చేసి ఇక్కడి సమస్యలు తెలుసుకున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వపరంగా రామగుండంలో స్పోర్ట్స్ హబ్ గా పెద్దఎత్తున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని చెప్పారు. రూ.8 వేల కోట్లతో రామగుండం జెన్కో లో సూపర్ క్రిటికల్ పవర్ ఎ÷%-%లాంట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎంపీ వంశీ కృష్ణ అన్నారు. దీని ద్వారా సుమారుగా 2 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని తెలిపారు. ప్లాంట్ నిర్మాణం కోసం నావంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. పార్లమెంట్ పరిధిలో అవసరం అయితే నూతన రైల్వే లైన్ ఏర్పాటు కృషి చేస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు. రామగుండంలో నేడు పండుగ రోజు అని, నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడు బీ పవర్ హౌస్ అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. పవర్ హౌస్ నిర్మాణం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. 'పారిశ్రామిక ప్రాంతంలో ఉపాధి లేక ఇక్కడి ప్రజలు వలస పోతున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి. అంతర్గాం బర్మా కాందిశీకులకు పట్టాలు ఇవ్వాలి. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి. సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు.







# అప్రమత్తంగా ఉండండి

**మొదటి పేజీ తరువాయి...**

రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్యారోగ్య శాఖాధికారులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని సీఎస్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రిజర్వాయర్ల గేట్లు ఎత్తుతున్న దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు.

## హర్యానా ఎన్నికల
# తేదీల్లో మార్పు

**మొదటి పేజీ తరువాయి...**

ఫతేబాద్, హిసార్‌లోని వేలాది కుటుంబాలు రాజస్థాన్ వెళ్తారని, అక్టోబర్ 1న ఎన్నికల్కెనందున వారు తమ ఓటింగ్ హక్కును వినియోగించుకోలేరని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసీ తాజా నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. గతంలో కూడా వివిధ కమ్యూనిటీల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ తేదీలను ఈసీ సవరించినట్టు వివరించింది.

## పట్టాలకెక్కిన మరో మూడు
# కొత్త వందే భారత్ రైళ్లు



న్యూఢిల్లీ, ఆగస్ట్ 31 (ప్రభాత ఉదయం): ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్‌నవూ- మేరఠ్, మదురై- బెంగళూరు, చెన్నై- నాగర్‌కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధి చెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపుల వల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్ రైలు వల్ల మేరఠ్- లఖ్‌నవూ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట మేర ఆదా అవుతుందన్నారు. అలాగే, చెన్నై ఎగ్మోర్- నాగర్‌కోయిల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వల్ల రెండు గంటలు, మదురై- బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల గంటన్నర వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని మోదీ చెప్పారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వెంబడి కెనెక్టివిటీని మరింత పెంచే మూడు వందే భారత్ రైళ్ల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ప్రారంభించారు. విరీరట్ సిటీ-లక్నో, మధురై-బెంగళూరు, చెన్నై ఎగ్మోర్-నాగర్‌కోయిల్ మధ్య ప్రయాణించే ఈ కొత్త రైళ్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రారంభించినట్టు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మ నిర్భర్ భారత్' చర్యల్లో భాగంగా కొత్త రైళ్లతో మరింత వేగం, సౌకర్యవంతమైన ప్రయాణం సాకరమవుతుందని పేర్కొంది.'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా వందే భారత్ రైళ్లను తొలిసారిగా 2019 ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టారు. సౌకర్యవంతమైన ప్రయాణం, వేగవంతమైన ప్రయాణం కోసం తీసుకువచ్చిన వచ్చిన ఈ రైళ్లు ప్రస్తుతం 100కు పైగా రాకపోకలు సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 280 జిల్లాలను కలుపుతూ ప్రయాణం సాగిస్తున్నాయి. -విరీరట్ సిటీ-లక్నో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ : విరీరట్‌ను లక్నోతో కలిపే తొలి వందే భారత్ రైలు ఇది. పర్యాటకాన్ని పెంచేందుకు, రాష్ట్ర రాజధానితో వేగవంతమైన అనుసంధానం వల్ల స్థానిక పరిశ్రమలకు ఈ రైలు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. -మదురై-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్: మదురై టెంపుల్ సిటీని బెంగళూరు కాస్మో పాటిటలన్ హబ్‌ను కలుపుతుంది. దీంతో వాణిజ్యం, విద్య, తమిళనాడు-కర్ణాటక మధ్య ఉద్యోగుల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుంది. చెన్నై ఎగ్మోర్-నాగర్‌కోయిల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్: ఈ ప్రాంతంలో తొలి వందే భారత్ సర్వీస్ ఇది. తమిళనాడులోని 726 కిలోవిరీటర్లను కలుపుతూ 12 జిల్లాల విరీదుగా వెళ్తుంది. యాత్రికులు, స్థానికులకు మెరుగైన ట్రావెల్ సదుపాయాన్ని అందిస్తుంది. కాగా, ఈ వందే భారత్ రైళ్లలో కవచ్ టెక్నాలజీ, రొటేటింగ్ చైర్స్, ఫ్రెండ్లీ టాయిలెట్స్, ఇంటిగ్రేటెడ్ బ్రయిలె సిగ్నేజెస్ వంటి అడ్వాన్స్‌డ్ ఫీచర్లు కల్పించారు.

# టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

**మొదటి పేజీ తరువాయి...**

ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ స్థాయి బుద్ధ మ్యూజియంను ఏర్పాటు చేయను న్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ టూరిజంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు . ఇందులో భాగంగా హైదరాబాద్-నాగార్జున సాగర్ మధ్య ఫోర్ లేన్ రోడ్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే హుస్సేన్ సాగర్ చుట్టూ చుట్టూ స్కై వాక్ వే నిర్మించాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని అధికారులకు సీఎం సూచించారు. అనుభవమున్న కన్‌స్టలెన్సీలు,నిపుణులతో అంతర్జాతీయస్థాయి నమూన డిజైన్లు తయారు చేయించాలన్నారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్? కోర్టులు, వివిధ స్టాళ్ల ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీ లో సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధారామాలు, పర్యాటక స్థలాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దేశ విదేశాల్లోని టూరిస్టులను ఆకర్షించేందుకు ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్ ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కైవ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. టితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ను ఈ ప్రణాళిక లో భాగం చేయనుంది. నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేస్తారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్ లో విహారించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందించనున్నారు. గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆక్రమణలుంటే తొలగించాలని, అక్కడున్న ఇండ్ల వాసులు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



పదవి విరమణ చేసిన సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న బిల్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

# టిజి ఎస్‌పిడిసిఎల్ సిజిఎం (ఫైనాన్స్) పి కృష్ణారెడ్డి పదవి విరమణ

హైదరాబాద్, ఆగస్టు31(ప్రభాత ఉదయం): టిజిఎస్‌పిడిసిఎల్ సిజిఎం (ఫైనాన్స్) పి కృష్ణారెడ్డి పదవి విరమణ చేశారు . శనివారం సిజిఎం కృష్ణారెడ్డి పదవీ విరమణ సందర్భంగా బిల్లింగ్ ఏజెన్సీ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, ఎం దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, భరద్వాజ్ లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృష్ణారెడ్డి శేష జీవితం ఆరోగ్యం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న అనాలాజిక్ కంపెనీ మేనేజర్ సాయి రెడ్డి, ఉద్యోగులు



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

# విద్య వ్యాపారం కాదు... సేవ: ఎమ్మెల్యే జిఎంఆర్

### పామాపురం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం శేఖర్ పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) విద్య అనేది వ్యాపారం కాదు సేవగా భావించి గ్రామీణ విద్యార్థులకు విద్యా బోధనలను చేసి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా మంచి పని చేసే వాళ్లను మంచి మనుషులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని దేవరకద్ర శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. శనివారం కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మున్నూరు శేఖర్ పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శేఖర్ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... సమాజంలో విద్యుత్ తోనే గౌరవం, అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకోసం పిల్లల తల్లిదండ్రులు విధిగా చదివించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బి ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .




పదవి విరమణ చేసిన హెడ్మాస్టర్ ఏం శేఖర్ దంపతులను సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## పేదలకు విద్యను
# దూరం చేస్తున్నారు

**మొదటి పేజీ తరువాయి...**

ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల నియామకం, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన ఆహారం అందించటంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ప్రమాదం అంచున ప్రభుత్వ విద్య ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు మంచివి కావని హితవుపలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో గురుకుల పాఠశాల వ్యవస్థను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురుకుల పాఠశాలల్లో ఇప్పటివరకు 34మంది విద్యార్థులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. పేదపిల్లలు చనిపోతే కాంగ్రెస్ సర్కార్‌కు పట్టింపే లేదని ధ్వజమెత్తారు. పాలమాకులలో పిల్లలు కారం తిండి తినలేక రో÷%-%డడెక్కారని మండిపడ్డారు. ఇలాంటి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని, గురుకులాల్లో మౌలిక సదుపాయాలపై రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురుకులాల్లో నాణ్యమైన తిండి పెట్టడం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలు చదువుతున్నారనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డి బడాయి మాటలు చెప్పడం తప్ప చేతలు మాత్రం లేవని ధ్వజమెత్తారు.

## మహిళలపై నేరాల్లో
# సత్వర న్యాయం జరగాలి

**మొదటి పేజీ తరువాయి...**

కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా అత్యాచార ఘటనల్లో వీల్కెనంత త్వరగా న్యాయం జరగాలన్నారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణంతో పాటు భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టుపై కానీ న్యాయవ్యవస్థపై కానీ ఎవరూ ఎప్పుడూ అవిశ్వాసంగా మాట్లాడ లేదన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని మోదీ అన్నారు.ఎమర్జెన్సీ విధించడాన్ని 'చీకటి' కాలంగా అభివర్ణించిన ప్రధాని, ప్రాథమిక హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలపై, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను కాపాడిరదని కొనియాడారు. గత పదేళ్లలో కోర్టుల మోడరన్కెజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ రెండు రోజుల న్యాయ సదస్సులో చాలా కీలకమైనటువంటి చర్చ జరగనుందని మోదీ అన్నారు. 140 కోట్ల దేశ ప్రజల సంకల్పం ఒకటేనని.. అదే వికసిత్ భారత్ అని అన్నారు. భారత న్యాయ వ్యవస్థకు జిల్లా కోర్టులు చాలా కీలకమని పేర్కొన్నారు. జిల్లా కోర్టుల్లో నాలుగున్నర కోట్ల కేసులు పెండిరగ్‌లో ఉన్నాయని మోదీ తెలిపారు.

## హైడ్రా కమిషనర్
# చెరువుల ఆకస్మిక తనిఖీ

**మొదటి పేజీ తరువాయి...**

త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అమీన్‌పూర్ లో శంభుని కుంట, శంబిగుంట, బంధంకొమ్ము, చక్రపురి కాలనీ, అమీన్‌చెరువులను కమిషనర్ పరిశీలించారు. ఈ చెరువుల కబ్జాకు గురైనట్లు అడ్వకేట్ రవికృష్ణ హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్థానికులకు హామీ ఇచ్చారు. మాదాపూర్‌లోని ఈదులకుంట చెరువును కూడా హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. రెవెన్యూ రికార్డులలో కానామేట్ గ్రామం సర్వేనెంబర్ 7లో, 6 ఎకరాల ఐదుగుంటలు ఈదుల చెరువు ఉందని, అయితే రెవెన్యూ రికార్డుల ప్రకారం చెరువు లేదని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. చెరువు పక్కనే ఉన్న విష్ణు బిల్డర్స్ ఈదులకుంట చెరువును కబ్జా చేస్తున్నారని శేరిలింగంపల్లి సిపిఎం శోభన్ చేసిన ఫిర్యాదు మేరకు కమిషనర్ ఈదులకుంట చెరువును సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కబ్జాదారులు చెరువును భారీట్రక్కులతో పూడ్చేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. మాదాపూర్ ఈదులకుంట చెరువును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన వారికి హామీనిచ్చారు. చెరువులోకి వచ్చే నాలాను పునరుద్ధరిస్తామని నాలాలు, చెరువులు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.

# అప్ప చెరువులో ఆక్రమణలు కూల్చివేత



అప్ప చెరువులో ఆక్రమణలను తొలగిస్తున్న హైడ్రా అధికారులు



కూల్చి వేతలను ఆపకపోతే ఆత్మహత్య చేసుకుంటాన ంటున్న ఓ షెడ్డు యజమాని



కూల్చివేతలు జరుగుతున్న ప్రాంతంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



తమ షెడ్డు కూల్చవద్దంటు పోలీసుల ముందు రోదిస్తున్న ఓ మహిళ

బుద్వేల్, ఆగస్టు31(ప్రభాత ఉదయం): గగన్ పహాడ్ అప్ప చెరువు సర్వే నెంబర్లు 89, 90 లో వెలసిన పరిశ్రమ ల షెడ్లను శనివారం హైడ్రా అధికారులు కూల్చి వేశారు. అప్ప చెరువు ఎఫ్ టీ ఎల్ పరిధిలో మొత్తం 14 షెడ్లు ఉన్నట్లు గుర్తించిన అధికారులు సాయంత్రం వరకు ఏడు షెడ్లను నేలమట్టం చేశారు. కొన్ని రేకుల షెడ్లు ఉండగా, కొన్ని పరిశ్రమ లు పక్క నిర్మాణాలుగా ఉన్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు.

**తమ షెడ్లు కూల్చ వద్దు :**

**బాధితుల రోధనలు :**

అప్ప చెరువు పై భాగంలో తాము పరిశ్రమ ల ఏర్పాటు కోసం షెడ్లు వేసుకున్నామని వాటిని కూల్చ వద్దని బాధితులు వాపోయారు. తమ షెడ్లు కూలిస్తే ఆత్మహత్య చేసుకుంటామని ఒకరు హాల్ చల్ చేశారు. ఓ మహిళ తమ షెడ్డును కూల్చవద్దని శంషాబాద్ ఏసీపీ కె. శ్రీనివాస్ రావు ను ప్రాధేయపడ్డారు.

**కూల్చివేతలు కొనసాగుతాయి :**

గగన్ పహాడ్ సర్వే నెంబర్ 89, 90 లలో 17.35 ఎకరాలు అప్ప చెరువు ఉంది. దాంట్లో ఉన్న ఆక్రమణలు పూర్తిగా తొలగిస్తామని హైడ్రా అధికారులు తెలిపారు. 14 షెడ్లలో ఏడు షెడ్లను కూల్చివేశామని, మిగతావి కూడా కులుస్తామన్నారు.



కమ్యూనిటీ హాల్ కోసం స్థలాన్ని కేటాయించాలని డిప్యూటీ తహసీల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు.

## కమ్యూనిటీ హాల్ కోసం స్థలాన్ని కేటాయించండి

**శివరాంపల్లిలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలం ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించాలి**

రాజేంద్ర నగర్ ,ఆగస్టు31(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి కాలనీలో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 23లో కొందరు కబ్జా చేసి నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించాలని ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ రెవెన్యూ అధికారులను కోరింది. శనివారం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని శివరాం పల్లి ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు రెవిన్యూ అధికారులను కోరారు. శివరాంపల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీ, ప్రశాంత్ కాలనీలు వివిధ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు కమ్యూనిటీహాల్ లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు శనివారం రాజేంద్ర నగర్ డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. శివరాం పల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీ (కాటేదాన్ రెవిన్యూ సర్వే నెంబర్ 23) లో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నందున స్థానిక కాలనీ వాసులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని మంజూరు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. కొందరు ఈ ప్రభుత్వ భూమిపై కన్నేసి తప్పుడు పత్రాలతో కబ్జాకు యత్నిస్తున్నందున కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కాలనీ ల్లో సుమారు మూడు వేలకు పైగా జనాభా ఉన్నందుకు కమ్యూనిటీ హాల్ లేక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. అందుకోసం అధికారులు పూర్తి స్థాయిలో స్థలాన్ని పరిశీలించి ఈ సర్వే నెంబర్ లో కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని కేటాయించాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్, ఉపాధ్యక్షులు డి. ఆంజనేయులు, పి.రమాకాంత్, ప్రధాన కార్యదర్శి ఆర్.రఘురాజ్, కార్యదర్శులు పి ప్రకాష్ రెడ్డి శ్రీధర్, ఎస్. శ్రీనివాస్ దురేందర్, శివకుమార్. నర్సింహా, కాలనీ వాసులు రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.





## చెరువుల ఆక్రమణలను హైడ్రా తొలగించడం ఎంతో సంతోషకరం:

**బిజెపి యువమోర్చ్ నాయకుడు సూ రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఆగస్ట్ 31(ప్రభాత ఉదయం) సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలు తొలగించడం ఎంతో సంతోషకరమని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి యువమోర్చా కన్వీనర్ సూరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో గల అప్ప చెరువు, మామిడికుంటలలో హైడ్రా అధికారులు ఆక్రమణలను కూల్చివేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆక్రమణలు తొలగించకుంటే నగర ప్రజలు డ్రైనేజీ నీరు తాగాల అని విమర్శకులకు ఇచ్చిన సమాధానం పట్ల వినయ్ కుమార్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 46ఎకరాల చెరువును స్వాధీనం చేసుకొని పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కోరారు. అప్ప చెరువు ఆక్రమణల తొలగింపుతో నిలిచిపోకుండా పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో సైతం ఆక్రమణలను తొలగించి ప్రజలకు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా చెరులను తయారు చేయాలని ఆయన కోరారు. ఆగిపోకుండా చుట్టు పక్కల ఉన్న చెరువుల ( మామిడికుంట,శివారాంపల్లి ఉర్రచెరువు, పల్లెచెరువువు,కొత్తచెరువు ) ల లో ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆయన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోరారు.

## హైడ్రా కూల్చివేతలను ఖండించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**తనను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మండిపాటు..**



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,ఆగస్టు 31 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన కూల్చి వేతలు రాజకీయ పరమైన కూల్చివేతలుగా గోచరిస్తున్నాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. పట్టా భూముల్లో నిర్మించుకున్న నిర్మాణాలను రాజకీయ కక్షతో కూల్చి వేశారని ఆయన మండిపడ్డారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అప్పాచెరువు సమీపంలో హైడ్రా కూల్చివేతలను ఆయన ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా వ్యవహరించి నిర్మాణాలను కూల్చివేయడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తమ తాతల కాలం నుంచి వస్తున్న భూముల్లో చేపట్టిన నిర్మాణాలను అక్రమ నిర్మాణాలుగా ఎలా నిర్ణయిస్తారని ఆయన మండిపడ్డారు. 1980 నుంచి తమకు ఈ భూములు తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్నాయని అన్నారు. ఈ భూమి పట్టా మరియు మెట్ట భూమి అని సర్వేనెంబర్ 88, 89 లో విస్తరించి ఉందన్నారు. ఇలాంటి భూములు అప్పాచెరువు ఆప్టల్ కు సంబంధించినవన్నారు. ఇప్పటి వరకు ఏనాడూ నోటీసు కానీ బౌండరీ మార్కింగ్ కానీ చేయలేదు .వారసత్వంగా వచ్చిన భూములలో సైతం నిర్మాణాలు చేపడితే ఎలా కూల్చివేస్తారని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయ కక్షలను పెంచుకొని ఎలాగైనా తమను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు.ఈ నిర్మాణాలను పేదలు కూడా నిర్మించుకున్నారని వారు జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను ఎలా కూలుస్తారని ఆయన ఆవేదన చెందారు.తమ తండ్రి శ్రీశైలం రెడ్డికి తాతల కాలం నుంచి వచ్చిన స్థలంలో రెండు షెడ్లను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ విషయంపై అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని న్యాయపరంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తానని అన్నారు.ఓ ప్రజాప్రతినిధిగా ఉన్న తనకే ఇలాంటి సమస్య వస్తే సామాన్యుడి పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. నిబంధనలలో ఎక్కడ మీరకుండా నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అయినా కొందరు రాజకీయ లబ్ధి కోసం తనని ఎదుర్కోలేక ఇలాంటి చేష్టలకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు.తన స్థలంపై వచ్చిన తప్పుడు ఆరోపణలపై ప్రభుత్వ భూమిని కబ్జా చేశాను అని తప్పుడు ప్రచారాల పై తాను కోర్టును ఆశ్రయిస్తానని,సదరు రాజకీయ నాయకులపై మీడియా సంస్థలపై కోర్టులోనే పోరాడుతానని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి చేష్టలతో ప్రజలు విసిగిపోయారని,ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.కేవలం హైడ్రా పేరుతో ప్రజలను బ్లాక్‌మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు.ఈ చేష్టలు ఎప్పటికీ సరైనవి కావని ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను ఎండగట్టి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న మారం జగదీశ్వర్

## టీఎన్జీఓస్ కేంద్ర సంఘం నాయకులను సన్మానించిన పశువైద్య విశ్వవిద్యాలయం ఉద్యోగులు

బుద్వేల్, ఆగస్టు31(ప్రభాత ఉదయం): పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ , సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) లతో పాటు కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు , ముత్యాల సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణ్, తెలంగాణ నాలుగో తరగతి సెంట్రల్ అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ ల సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, వెటర్నరీ యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో పని చేస్తున్న అధికారుల నుండి నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దగ్గర పరిష్కరించబడతాయని తెలిపారు.

**పలు సమస్యలను టీఎన్జీవో స్ కేంద్ర సంఘం నాయకుల దృష్టికి తీసుకు వెళ్లిన వెటర్నరీ విశ్వవిద్యాలయం నాయకులు :**

విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి వైస్ చాన్సలర్ లను నియమించాలన్నారు. టీఎన్జీవోస్, టీజీవోస్ కేంద్ర నాయకత్వం చొరవ తీసుకోవాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయించి, పాత పెన్షన్ స్కీంను అందరూ ఉద్యోగులకు అమలు చేసేలా చూడాలన్నారు. విశ్వవిద్యాలయాల పాలకమండలిలో బోధనేతర సిబ్బంది నుంచి ఒకరికి అవకాశం కల్పించాలన్నారు. హెల్త్ కార్డులను అందజేసి నగదు రహిత వైద్య సేవలు ప్రతి ఉద్యోగి పొందుకునేలా చూడాలన్నారు. ఆరు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు . టైం స్కేల్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలన్నారు . ఖాళీగా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు . కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా దినసరి ఉద్యోగులుగా తీసుకొని వేతనాలు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం నాయకులు పి. దర్శన్, అంజి, ఆంజనేయులు తో పాటు టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు




సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వెటర్నరీ యూనివర్సిటీ ఉద్యోగులు



## వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్ పదవీ విరమణ

**పదవీ విరమణ చేసిన రమేష్ ను సన్మానించిన సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది**

రాజేంద్ర నగర్,ఆగస్టు31(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్ గా పనిచేస్తున్న రమేష్ శనివారం పదవి విరమణ చేశారు. పదవి విరమణ చేసిన సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్ ను సెక్యూరిటీ అధికారులు ఎస్ కె నయీమ్, యాదగిరి, హరి నారాయణ ల ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డుల సంగం అధ్యక్షులు సన్నీ, వై నరసింహ, ఎన్ రాము, ఎం బాలయ్య, ఎం హరికృష్ణ, ఏ దశరథ్, సెక్యూరిటీ గార్డుల ల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులు మాట్లాడుతూ... పదవి విరమణ చేసిన రమేష్ విధినిర్వహణలో నిక్కచ్చిగా ఉన్న ఎంతో ఆప్యాయంగా ఉండేవారన్నారు. ఆయన శేష జీవితం ఆరోగ్యం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



పాలమాకుల హాస్టల్ లో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ శశాంక్

## హాస్టల్‌కు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశాం: ఏ డి ఈ శ్రీనివాస్

**హాస్టల్ కు విద్యుత్ సరఫరాల్లో ఎలాంటి ఇబ్బందులు లేవు**

శంషాబాద్, ఆగస్టు31(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం పాలమాకులలో గల సంక్షేమ హాస్టల్ లో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశామని శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ శ్రీనివాస్ తెలిపారు. శనివారం హాస్టల్లో ఉన్న సమస్యలపై కలెక్టర్ శశాంక్ సందర్శించిన సందర్భంగా విద్యార్థులు సమస్యలను కలెక్టర్కు వివరించినప్పుడు విద్యుత్తు సమస్య ఉన్నట్లు చెప్పారని అయితే హాస్టల్ కోసం ప్రత్యేక 63 కెవి విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటలు సరఫరా ఉండేట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హాస్టల్లో అంతర్గతంగా విద్యుత్ సమస్య ఉండవచ్చు తప్ప కరపరాల్లో శాఖ పరంగా ఎలాంటి సమస్యలు లేవని ఆయన వివరించారు.

## టీజీ ఎస్‌పిడిసిఎల్ సిజిఎం (ఫైనాన్స్) కృష్ణారెడ్డి పదవి విరమణ

**పదవి విరమణ చేసిన సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానించిన అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్**



పదవి విరమణ చేసిన సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్



సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ అకౌంట్ ఆఫీసర్స్



సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ అకౌంట్ ఆఫీసర్స్

హైదరాబాద్, ఆగస్టు31(ప్రభాత ఉదయం) టీజీ ఎస్ పిడి సి ఎల్ సిజిఎం (ఫైనాన్స్) కృష్ణారెడ్డి శనివారం పదవి విరమణ చేశారు. శనివారం మింట్ కాంపౌండ్ లోని సిజిఎం ఫైనాన్స్ కార్యాలయంలో కృష్ణారెడ్డిని అకౌంట్స్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజయ్య ఆధ్వర్యంలో శాలువా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ... సిజిఎం కృష్ణారెడ్డి విధి నిర్వహణలో ఎంతో పనిచేశారన్నారు. కృష్ణారెడ్డి శేష జీవితం ఆరోగ్య సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సీజీఎం కృష్ణారెడ్డిని సన్మానించిన వారిలో ఎస్ ఏ ఓ లు వీరస్వామి, ఎంపీ రవికుమార్, రమణారెడ్డి, రవీందర్, గోపీకృష్ణ,గోవర్ధన్, కొండారెడ్డి,శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ ఏ,నాగరాజు, కె.నాగరాజు,శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.







సిజియం కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న

ఇంజనీర్స్ అసోసియేషన్ సెంట్రల్ సర్కిల్ ఎస్ ఇ వెంకన్న సికింద్రాబాద్ ఎస్ ఈ గోపయ్య

# విద్యార్థులకు పట్టెడు అన్నం పెట్టలేని రాష్ట్ర ప్రభుత్వం

**హరీష్ రావు ఆరోపణ**

**విద్యా శాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.**

**విద్యార్థినీలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నది: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**పాలమాకుల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఓదార్చిన నాయకులు**





శంషాబాద్. ఆగస్టు 31,(ప్రభాత ఉదయం) విద్యాశాఖ పై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా గురుకుల పాఠశాలలు భ్రష్టు పట్టి పోతున్నాయని రాష్ట్ర మాజీ మంత్రులు హరీష్ రావు. సబితా ఇంద్రారెడ్డి. రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో స్పందించిన రాష్ట్ర మాజీ మంత్రులు హరీష్ రావు. సబితా ఇంద్రారెడ్డి. యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శనివారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పరిస్థితులపై విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై చిన్న చూపు చూస్తున్నదని దీని కారణంగానే గురుకుల పాఠశాలలు అస్తవ్యస్తంగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించలేదని అప్పట్లో అసెంబ్లీలో ప్రస్తావించిన సమాధానం చెప్పలేదని సబితా రెడ్డి ఆక్షేపించారు. విద్యార్థులు కన్నీళ్ల పర్యంతమై తమ సమస్యలను వివరించారని అన్నంలో పురుగులు పప్పులో పురుగులు వస్తున్నాయని మిగతా సరుకులు కూడా నాసిరకంగా ఉన్నాయని వారు తెలిపారు. పాఠశాలలు తెరిచి నెలలు గడుస్తున్న విద్యార్థులకు ఒకే ఒక్క జత బట్టలను మాత్రమే అందజేశారని అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో ఉపాధ్యాయులు మాత్రం ఏం చేస్తారని వారు బయట దుకాణాలలో ఖరీదు చేయడంతో నాసిరకం వస్తువులు వస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సైతం సక్రమంగా అందించలేని దుస్థితిలో ఉన్నదని హరీష్ రావు. సబితా ఇంద్రారెడ్డి అన్నారు ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల ప్రజలు చదువుకునే పాఠశాలలను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరు కారుస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల పరిస్థితి అధ్వానంగా మారిందని విద్యార్థులకు కనీస సౌకర్యాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల విద్యార్థులు పాముకాటుకు గురై ప్రాణాలు వదులుతున్నారని మరికొన్ని చోట్ల ఎలుకలు కరిచి ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిద్రమత్తును వదిలి వెంటనే విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి మంత్రులు ప్రతిపక్ష నాయకులను వేధించి తమ పార్టీలోకి చేర్చుకోవడం పై ఉన్న శ్రద్ధ పరిపాలనపై చూపడం లేదని ఆరోపించారు. వారితో మాట్లాడిన విద్యార్థులు తమ సమస్యలను ఏకరూపేటి కన్నీరు మున్నేరుగా విలపించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు అందర్నీ ఏకపక్షంగా ఇతర ప్రాంతాలకు బదిలీ చేసి కొత్తవారిని నియమించాలని హరీష్ రావు. సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో మనోధైర్యం కల్పించడం కోసం వెంటనే మార్పులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర్కుంట సతీష్. దిద్యాల శ్రీనివాస్. మోహన్ రావు చక్రధర్ రెడ్డి. కావలి సతీష్.తదితరులు పాల్గొన్నారు.





చైర్మన్‌గా కురువ హనుమంతు

వైస్ చైర్మన్‌గా శ్రీకాంత్‌రెడ్డి

# గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్‌గా కురువ హనుమంతు

గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు31(ప్రభాత ఉదయం)గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కురువ హనుమంతు నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన కురువ హన్మంతు గతంలో మండల రైతు సమితి అధ్యక్షులుగా పని చేశారు. వైస్ చైర్మన్ గా గంగిరెడ్డి గారి శ్రీకాంత్ సహా 12 మంది కమిటీ సభ్యులు నలుగురు శాశ్వత సభ్యులతో నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం కొలువుదీరింది. నూతన పాలక వర్గం నేటి నుండి రెండేళ్ల కాల వ్యవధిలో పని చేయనున్నారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి: గట్టు ఎస్సై కేటీ మల్లేష్



గట్టు, ఆగస్టు31(ప్రభాత ఉదయం) గట్టు మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ ఆదేశాల మేరకు గట్టు ఎస్సై కేటీ మల్లేష్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ... గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ అదేవిధంగా షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయకూడదని చెప్పారు.

# డబ్బులు వసూలు చేసే చరిత్ర నాది కాదు

**వసూలు చేసినట్టు రుజువులు చూపించండి.**

**బఫర్ జోన్‌లో ఇండ్లు కట్టి పట్టాలు చేసి అమ్మి డబ్బులు తీసుకుని మోసం చేసిన నాయకుల ఇళ్లకు వెళ్లి పోరాటం చేద్దాం**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం) డబ్బులు వసూలు చేసే చరిత్ర నాది కాదు అని, రుజువులు చూపిస్తే దేనికైనా సిద్ధమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు శుక్రవారం హైడ్రా కమీషనర్ కి వినతి పత్రాలు ఇచ్చి ఫోటోలు దిగి వాళ్ళందరూ ప్రజల దగ్గరికి వచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం ఎమ్మెల్యే కి సవాలు చేస్తూ.. నేను చాలా స్పష్టంగా అనేక వీడియోలలో తో సహా గాంధీ భవన్ ప్రెస్ తో సహా కూడా మీకు స్పష్టత ఇస్తున్నానని అన్నారు. నేను గత ఎనిమిది సంవత్సరాల నుంచి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని అనేక సమస్యలపై, రోడ్ల మీద పోరాటం చేశానని తెలిపారు. ఎమ్మెల్యే ఆరోపణ చేసినట్టుగా డబ్బులు వసూలు చేసే చరిత్ర నాకు లేదు, అలా డబ్బులు వసూలు చేసే చరిత్ర మీ షాడో లకి, మీ అనుచరులకు మీ వాళ్లకే ఉంది. ఇది మీకు ఛాలెంజ్ దీనికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. విజయరామ రావు, జయప్రకాశ్ నారాయణ్ కాలంలోని చెరువుల మ్యాప్ లను, మాధవరం కృష్ణ రావు ఎమ్మెల్యే అయినాక ఈ పది సంవత్సరాల కాలంలో ఇప్పటి చెరువుల మ్యాప్ లు తీసుకుంటే ఎన్ని చెరువులు నాళాలు ఆక్రమణలకు గురయ్యాయో తెలుస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్యే మీకు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ తరుపు నుండి డబ్బులు వసూలు చేసిన వారిని చూపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాళ్ళని పార్టీ నుండి సస్పెండ్ చేపిస్తానని అన్నారు. ప్రజలారా మీ దగ్గర ఎవరైనా నోటీసులు చూపించి డబ్బులు వసూలు చేస్తే వాళ్ళ మీద పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వండని అన్నారు. ఎమ్మెల్యే ఆరోపణలు చేసిన విధంగా మా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎవరైనా వసూలు చేసి ఉంటే మీకు చేతనైతే మీకు దమ్ముంటే మీరు మాట్లాడింది నిజమైతే ఆధారాలతో నిరూపించి ఈ కూకట్ పల్లి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే, ఎంపీ పేద ప్రజల జోలికి వస్తే కబడ్దార్ అంటున్నారు. పది సంవత్సరాల నుంచి మాధవరం కృష్ణ రావు ఎమ్మెల్యే అయినాక బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక మైసమ్మ చెరువు, రంగనాయకి చెరువు సుందరీకరణ పేరుతో పెద్ద పెద్ద బడా బిల్డర్లకు అప్పచెప్పి అనేక మంది ప్రజా ప్రతినిధులు అందులో భాగస్వాములుగా ఉండి బఫర్ జోన్ లో ఇండ్లు కట్టి పట్టాలు చేసి అమ్మి సొమ్ము చేసుకుని ఈరోజు పేద ప్రజలకి అన్యాయం జరిగితే ఊరుకోము అంటున్నారు. ప్రజలారా మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్న నాయకుల్ని గతంలో మీకు అమ్మి మీ దగ్గర డబ్బులు తీసుకున్న నాయకుల ఇళ్లకు వెళదాం అవసరమైతే మేము వస్తాం మిమ్మల్ని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదు. మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు.



# రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్దారణ ప్రక్రియ

గద్వాల(కేటిదొడ్డి),ఆగస్టు31(ప్రభాత ఉదయం)మండల వ్యవయాధికారిణి మహాలక్ష్మీ ఆధ్వర్యంలో మండలంలోని రేషన్ కార్డు లేక రుణమాఫి కాని రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియ శనివారం కొండాపురం గ్రామంలో నమోదు చేశారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతుల ఇంటింటికీ వెళుతూ ప్రత్యేక యాప్ లో రైతుల వివరాలు నమోదు చేస్తూ వారి కుటుంబ సభ్యులతో సెల్ఫీ ఫోటో దిగి యాప్ లో అప్ లోడ్ చేశారు. అలాగే వారి నుండి కుటుంబ ధృవీకరణ పత్రం కూడా తీసుకొని యాప్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగస ఏఓ మహాలక్ష్మి మాట్లాడుతూ... రూ.2 లక్షలలోపు రుణమాఫీ కాని రైతుల వివరాలను ప్రభుత్వం రూపొందించిన రైతుభరోసా, పంట రుణమాఫీ యాప్‌లో పొందుపర్చడం జరుగుతుందన్నారు. రుణమాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ సర్వేలో భాగంగా కుటుంబసభ్యుల ఆధార్‌తో పాటు భూమి సర్వే నంబరు లోన్ ఖాతా వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు ప్రియాంక, మమత, రైతులు పాల్గొన్నారు.



# ప్రపంచంలో ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి పార్టీ

**దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ బీజేపీ పార్టీ.. బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు31(ప్రభాత ఉదయం)గద్వాల మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు బాలేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యాశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూలి....దేశంలో వేలాది పార్టీలో ఉన్న ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుంది అని నిజమైన సెక్యులర్ పార్టీ బీజేపీ అని అన్నారు. మిగతా పార్టీలు కొందరికి మాత్రమే పనిచేస్తున్నాయి, దాదాపు అన్ని పార్టీలు కుటుంబ పార్టీలు, కుంభకోణాల స్వార్ధ రాజకీయ పార్టీలుగా మిగిలాయని అన్నారు, ఈనెల రెండో తేదీన ( సోమవారం ) సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత్వం తీసుకుంటారన్నారు. మూడో తేదీన ( మంగళవారం ) రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రారంభమవుతుంది, సెప్టెంబర్ 4 , 5 మన జిల్లా కేంద్రాలలో ప్రారంభమవుతుందన్నారు. సెప్టెంబర్ 6వ తేదీ మండల కేంద్రాలలో ప్రారంభంతో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయాలని ప్రతి పోలింగ్ బూత్ లో 200 మందికి తగ్గకుండా సభ్యత్వాలు చేయాలని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో ఈ సభ్యత్వం చాలా ఉపయోగపడుతుందని జిల్లాలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నాయకత్వంలోలి పెద్ద ఎత్తున మెజార్టీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు జడ్పిటిసిలు , జిల్లా పరిషత్ చైర్మన్ కైవసం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అల్లంపూర్ పోటీ చేసిన అభ్యర్థి రాజగోపాల్, బిజెపి నాయకులు లత్తి పురం రామిరెడ్డి, అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సరళసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద



కొత్తకోట, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) మదనాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన సరళ సాగర్ ప్రాజెక్టుకు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది, ఎగువ నుండి భారీ స్థాయిలో వద్ద వస్తున్నడంతో సరళసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకుంటుందని అధికారులు సూచిస్తున్నారు, వరద ఇలాగే కొనసాగితే ప్రాజెక్టుకు ఆటోమేటిక్ సైఫన్ సిస్టమ్ తెలుసుకునే అవకాశం ఉందని సమీప దిగున ఉన్న ప్రాంతాలకు పొలాల రైతులు ప్రజలు అప్రమత్త ఉండాలని ఇరిగేషన్ అధికారులు తెలిపారు,

# పాలమాకుల విద్యార్థులను నేను ఆదుకుంటా

**వారికి అండగ నేనుంటా. కందకట్ల సిద్దు రెడ్డి**



శంషాబాద్, ఆగస్టు 31(ప్రభాత ఉదయం) పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు పలు సమస్యలతో సతనోత్తమవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వారికి తాను అండగా ఉంటానని ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నంలో కూరలో పురుగులు వస్తున్నట్లు. పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా లేవని విద్యార్థులు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. మంచినీటి సౌకర్యం లేకపోవడంతో వారం రోజులకు ఒకసారి స్నానాలు చేస్తున్నట్లు విద్యార్థినిలు అధికారులకు వివరించినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మరోవైపు తాగునీటికి సైతం కటకట ఉన్నట్లు ఆయన తెలిపారు. వారికి సరియైన దుస్తులు సైతం లేకపోవడం తన దృష్టికి వచ్చిందని కందకట్ల సిద్దు రెడ్డి తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలు తీర్చడానికి తన వంతు సహాయం చేస్తానని స్పష్టం చేశారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎంపీకి వినతిపత్రం అందజేసిన సభ్యులు

# రాష్ట్రంలో సీపీయస్ రద్దుకు కట్టుబడి ఉన్నాం

**నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి**

గద్వాల ,ఆగస్టు31(ప్రభాత ఉదయం)తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టరేట్ లో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి సీపీఎస్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. సీపీయస్/యూపియస్ ని రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేస్తూ పార్లమెంట్లో మాట్లాడటం గురించి , అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానం అమలు ప్రకటన చేసే విధంగా చొరవ చూపాలని ఎంపీ కోరినట్లు వారు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ మల్లు రవి కాంగ్రెస్ ప్రభుత్వం పాత పెన్షన్ విధానానికి అనుకూలంగా ఉంది కాబట్టి ఎన్నికలకు ముందే మ్యానిఫెస్టోలో ఉంచడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న యూనిఫైడ్ పెన్షన్ కు వ్యతిరేకంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా %జ్పా.నా% విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు లక్షల యాభై వేల ఉద్యోగ కుటుంబాలకు మేలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ – ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానం (యూ.పి.ఎస్ )నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ విధానంలో ఉద్యోగి పూర్తి పెన్షన్ పొందాలంటే 25 సంవత్సరాల సర్వీసు తప్పనిసరి కావడంతో ఎస్ సి, ఎస్ టి, ఓబిసి అంగవైకల్యం గల ఉద్యోగులకు హాని కల్గించే, ఆరోగ్య కార్డులు, రిటైర్మెంట్ చెల్లింపులపై టాక్స్ విషయంలో స్పష్టత లేని యూ.పి.ఎస్ విధానాన్ని కాంగ్రెస్ ఎ.ఐ.సి.సి అధ్యక్షులు ఖర్గే పత్రికా ముఖంగా ఖండించిన విషయం ఎంపీ దృష్టికి తీసుకెళ్లామన్నారు.. ఈ యూ.పి.ఎస్ విధానంలో ప్రభుత్వ ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్లో పెట్టి కార్పోరేట్లకు మేలు చేస్తూ, ఉద్యోగులకు హానిచేసే గ్యారెంటీ లేని పెన్షన్ విధానాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తుండగా %జ్పా.నా% విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్,ఛత్తీస్గఢ్,జార౦ండ్,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీయస్ జిల్లా సభ్యులు ఆంజనేయులు , పరుశరామ్, రాఘవేంద్ర , తిరుమలేష్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్

# సిస్టుల వెంకటరమణమూర్తి పదవి విరమణ

**పదవి విరమణ చేసిన వెంకటరమణమూర్తిని సన్మానించిన విద్యార్థులు**

మెహదీపట్నం, ఆగస్టు31(ప్రభాత ఉదయం)మెహదీపట్నం గుడిమల్కాపూర్ లోగల అన్నమాచార్య సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ సిస్టుల వెంకటరమణమూర్తి పదవి విరమణ చేశారు. శనివారం వెంకటరమణమూర్తి పదవి విరమణ చేసిన సందర్భంగా విద్యార్థులు దంపతులను ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. అనంతరం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్ వెంకటరమణమూర్తి ను సన్మానిస్తున్న శిక్షకులు



ప్రిన్సిపాల్ వెంకటరమణమూర్తి దంపతులకు ప్రశంశాపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.